ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.08.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో ఈరోజు ప్రత్యేక ప్రతినిధుల 25వ రౌండ్ టేబుల్ చర్చలు జరుపుతారు.

2. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు నుండి కెనడా, అమెరికాలలో పర్యటిస్తారు.

3. దేశంలో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తూ తీసుకొచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ UPI పదేళ్లు పూర్తి చేసుకుంది.

4. భారత్, శ్రీలంక జట్ల మధ్య కొలంబోలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ లో లంచ్ బ్రేక్ సమయానికి శ్రీలంక మొదటి ఇన్నింగ్స్ లో 4 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది.

-----------------------

**INDIA - CHINA TALKS**

భారత్-చైనా సరిహద్దు సమస్యపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో కలిసి బీజింగ్‌లో ఈరోజు ప్రత్యేక ప్రతినిధుల 25వ రౌండ్ చర్చలు జరుపుతారు. సరిహద్దు సమస్యతో పాటు ఇతర ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నాయకులు చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా అజిత్ దోవల్ చైనా ఉపాధ్యక్షుడు హాంగ్ జెంగ్‌ను కూడా కలుసుకుంటారు. చైనాలో జరిగే రెండు రోజుల పర్యటన నిమిత్తం జాతీయ భద్రతా సలహాదారు నిన్న బీజింగ్‌కు చేరుకున్నారు. దోవల్-వాంగ్ చర్చలకు

ముందు, చైనాతో మంచి సంబంధాలు కొనసాగాలంటే సరిహద్దు ప్రాంతాలలో ప్రశాంతత అత్యవసరమని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పునరుద్ఘాటించారు. భారత్-చైనా సరిహద్దు వివాదాన్ని సమగ్రంగా పరిష్కరించేందుకు 2003లో ఏర్పాటు చేసిన సరిహద్దు చర్చల యంత్రాంగంలో దోవల్, వాంగ్ ఇద్దరూ ప్రత్యేక ప్రతినిధులుగా ఉన్నారు.

**NSD**

-----------------------------------

**SITHARAMAN - US CANADA VISIT**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు నుండి కెనడా, అమెరికాలలో పర్యటిస్తారు. ఉభయ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం, పెట్టుబడులను ప్రోత్సహించడం ప్రపంచ ఆర్థిక ప్రాధాన్యతలపై సహకారాన్ని పెంపొందించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. టొరంటోలో జరిగే పర్యటనలో భాగంగా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కెనడా ఆర్థిక మంత్రి ఫ్రాంకోయిస్-ఫిలిప్ షాంపైన్‌తో కలిసి ప్రారంభ ఆర్థిక సంభాషణలో పాల్గొంటారు. స్థూల ఆర్థిక పరిణామాలు, ఆర్థిక రంగ సహకారం, ద్వైపాక్షిక పెట్టుబడి అవకాశాలపై ఇరు దేశాలు అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ చర్చ వేదిక ఉపయోగపడుతుంది. ప్రముఖ సంస్థల సీఈఓలు, అధ్యక్షులు, సీనియర్ ప్రతినిధులతో జరిగే పెట్టుబడి రౌండ్ టేబుల్ సమావేశంలో కూడా నిర్మలా సీతారామన్ పాల్గొంటారు.

**NSD**

-----------------------------------

**RIJIJU ARTICLE**

పార్లమెంట్ సమావేశాలకు పదేపదే అంతరాయాలు కలిగించిన ప్రతిపక్ష పార్టీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే, నిరసన తెలిపే, ఓటు వేసే హక్కును రాజ్యాంగం కల్పించిందే తప్ప, పార్లమెంట్‌ను అడ్డుకోవడానికి లేదా తమ రాజకీయ డిమాండ్లు నెరవేరనప్పుడు పార్లమెంట్‌ను స్తంభింపజేయడానికి ప్రతిపక్ష పార్టీలకు ఎలాంటి హక్కు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈరోజు ఒక ఆంగ్ల దినపత్రికకు రాసిన

వ్యాసంలో ఆయన పార్లమెంట్ అనేది రాజకీయ పార్టీలకు చెందినది కాదని, దేశ ప్రజలదని స్పష్టం చేశారు.

**NSD**

---------------------------------

**REV PM-IFS**

తమ నియామక దేశాలలో అట్టడుగు స్థాయి భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని, ఆయా దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయాలని యువ డిప్లొమాట్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు. 2025వ బ్యాచ్ చెందిన భారత విదేశీ సేవల ఆఫీసర్ ట్రెయినీలతో సంభాషిస్తూ మోదీ... సాంప్రదాయ దౌత్య సర్కిళ్లకు మించి తమ నెట్‌వర్క్ లను విస్తరించుకోవాలని, ప్రజలతో భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవాలని మోదీ కోరారు.

**NSD**

---------------------------------

**GOVT- FLOUR**

గోధుమ పిండి సంబంధిత ఉత్పత్తులపై ఎగుమతి ఆంక్షలను ప్రభుత్వం ఎత్తివేసింది. దీంతో ఆటా, మైదా, రవ్వ, ఇతర గోధుమ ఆధారిత ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడానికి మార్గం సుగమమైంది. గోధుమ పిండి, సంబంధిత ఉత్పత్తుల ఎగుమతి విధానాన్ని ప్రభుత్వం తక్షణమే అమల్లోకి వచ్చేలా విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఆదేశాలు జారీ చేసింది.

**NSD**

---------------------------------

**JOSHI UGC AICTE**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నిన్న విశ్వవిద్యాలయ నిధుల సంఘం UGC, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యా సంస్థలను బలోపేతం చేయడానికి - మారుతున్న ప్రాధాన్యతలు, వ్యూహాలపై చర్చించారు. విద్యా సంస్థల క్రీడల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించడం,

యువతలో క్రీడా ప్రతిభను పెంపొందించడంపై దృష్టి సారించి 'ఖేలో భారత్' గురించి చర్చించినట్లు జోషి సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు.

**NSD**

---------------------------------

## UPI - TEN YEARS

డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తూ తీసుకువచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ పదేళ్లు పూర్తి చేసుకుంది. 2016 ఆగస్టు 25న ప్రారంభించిన UPI, లావాదేవీల పరిమాణంలో దాదాపు 13 వేల రెట్లు ముందుకెళ్లింది. వార్షిక లావాదేవీల పరిమాణం 2016-17లో కేవలం 1.78 కోట్ల లావాదేవీల నుండి 2025-26 నాటికి 24 వేల 162 కోట్లకు పైగా లావాదేవీలకు విస్తరించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.  ఇదే సమయంలో లావాదేవీల విలువ కూడా ఏడు వేల కోట్ల నుండి దాదాపు 314 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. డిజిటల్ చెల్లింపుల కోసం UPI ప్రపంచ వేదికగా కూడా అవతరించిందని, ప్రస్తుతం ఇది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్, భూటాన్, శ్రీలంక, నేపాల్, సింగపూర్, మారిషస్, ఖతార్, కంబోడియా, గ్రీస్ మాల్దీవుల్లో అందుబాటులో ఉందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రియల్-టైమ్ చెల్లింపు వ్యవస్థగా అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ IMF దీనిని గుర్తించిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------------

## PM- UPI

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ UPI  సేవలు దశాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు.  UPIని భారతదేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో ఒక పెద్ద మలుపుగా మోదీ అభివర్ణించారు. తమ UPI అనుభవాలను పంచుకోవాలని దేశప్రజలను కోరుతూ, UPI సాధించిన అపారమైన పరిమాణం, విస్తృతి ప్రతి

భారతీయుడు గర్వించదగ్గ విషయమని మోదీ అన్నారు.

**NSD**

---------------------------------

**AMIT SHAH - NSSC**

దేశంలోకి అక్రమ చొరబాట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని భద్రతా ఏజెన్సీలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు. న్యూఢిల్లీలో 9వ జాతీయ భద్రతా వ్యూహాల సదస్సు-2026 ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఆయన.... వివిధ జాతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు SOP లను రూపొందించడానికి మల్టీ-ఏజెన్సీ సెంటర్ వేదికలపై అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారంగా విశ్లేషించాలని ఆదేశించారు. ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, హోంమంత్రిత్వ శాఖకు చెందిన 'ప్రహార్' పథకం అమలు కోసం శిక్షణ ఇవ్వడం, పరారీలో ఉన్న నిందితులను వెనక్కి రప్పించి విచారణను వేగవంతం చేయాలని చెప్పారు. ఈ సదస్సు మొదటి రోజున, ఉగ్రవాద వ్యతిరేక సవాళ్లకు ప్రతిస్పందన, మల్టీ-ఏజెన్సీ సెంటర్ ద్వారా ఇంటెలిజెన్స్ సమ్మేళనం, విశ్లేషణ, కార్యాచరణ, మాదకద్రవ్యాల నియంత్రణపై విజన్ డాక్యుమెంట్, అక్రమ వలసదారుల గుర్తింపు, బహిష్కరణ, సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి విధాన రూపకల్పన, పాకిస్తాన్ సాగిస్తున్న ప్రాక్సీ యుద్ధం వంటి జాతీయ భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు.

**NSD**

---------------------------------

**DAY TEST IND VS SL**

భారత్, శ్రీలంక జట్ల మధ్య కొలంబోలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ మూడవ రోజున లంచ్ బ్రేక్ సమయానికి శ్రీలంక జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 4 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది. భారత్ తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్ల నష్టానికి 503 పరుగులు చేసింది. భారత్ తొలి టెస్టులో 165 పరుగుల తేడాతో విజయం సాధించి, రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0

తేడాతో ఆధిక్యంలో ఉంది. రెండో టెస్టును కూడా గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని భారత్ భావిస్తుండగా, సిరీస్‌ను సమం చేయాలని శ్రీలంక లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

---------------------------------
**REV. WEATHER IMD - DAY**

ఛత్తీస్‌గఢ్, బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు - మూడు రోజులలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, కేరళ, మాహె, మధ్య మహారాష్ట్ర ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా ఐఎండీ హెచ్చరించింది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణ, ఉత్తరాఖండ్, విదర్భ, ఈశాన్య ప్రాంతాలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం వరకు అండమాన్ నికోబార్ దీవులు, కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడాన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------------
**SHUKLA MP-1 25.08.2026**
**UPI - TEN YEARS**

The Unified Payments Interface (UPI) has completed ten years of transforming digital payments and has emerged as the backbone of India’s digital payments ecosystem. The UPI, which was launched on 25th August 2016, has surged almost 13 thousand fold in transaction volume. We have from our correspondent:

**VC-**

***The Finance Ministry said that the annual transaction volume expanded from just 1.78 crore transactions in 2016-17 to over 24 thousand 162 crore transactions in 2025-26. The transaction value also rose sharply from seven thousand crore to nearly 314 lakh crore during the same time period. The Ministry said that UPI***

***has also emerged as a global platform for cross-border digital payments and is currently operational in 11 countries. These are United Arab Emirates, France, Bhutan, Sri Lanka, Nepal, Singapore, Mauritius, Qatar, Cambodia, Greece and Maldives.***

***UPI has emerged as one of the most successful pillars of India's Digital Public Infrastructure, providing an interoperable, real-time payments platform. Today, it is the preferred mode of payment for millions of users, transforming the way India transacts. By bridging the digital divide, advancing financial inclusion, and expanding access to digital financial services, UPI has empowered individuals and communities across the country while driving broad-based economic participation. The unprecedented scale and reliability achieved by UPI have received global recognition. It said, the International Monetary Fund has acknowledged it as the world's largest real-time payment system. As of 2025, UPI accounts for nearly 49 per cent of the world's real-time payment transaction volume.***

**<><>DIPENDRA/ANAND/SHIVANG/0747**

**SHUKLA** **MP-II**
**25.08.2026**

**INDIA - CHINA TALKS**

National Security Advisor Ajit Doval will hold 25th round of Special Representatives' Talks with Chinese Foreign Minister Wang Yi on India-China Boundary issue in Beijing today. The two leaders will have an in-depth discussion on the boundary question as well as other bilateral, regional and international issues. Mr Doval will also call on China's Vice President Han Zheng during his visit. The National Security Advisor arrived in Beijing yesterday on a two-day visit to China.

Ahead of the Doval-Wang talks, External Affairs Minister S Jaishankar reiterated that "peace and tranquillity" along the border areas are a prerequisite for good relations with China. Both Mr Doval and Mr Wang are the designated Special Representatives' for the boundary talks mechanism, which was established in 2003 to comprehensively address the dispute of the India-China border.

The China-India Special Representatives' Talks are the main channel for negotiations between the two countries on the boundary issue. It is also an important platform for communication between the two sides on issues of mutual interest. In August last year, China and India successfully held the 24th round of talks, during which the two sides had candid and in-depth exchanges of views on the boundary question and reached a number of common understandings.

**NET/MEA/0730**

**SHUKLA MP-I**
**25.08.2026**
**IMD- WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for heavy to very heavy rainfall over Chhattisgarh and Madhya Pradesh today. The met department has forecast heavy rainfall over Uttar Pradesh, Bihar, Jharkhand, Madhya Maharashtra, Vidarbha, Sub Himalayan West Bengal, North East India, Tamil Nadu, Puducherry, Karaikal, Coastal Karnataka, Kerala and Mahe. According to IMD, thunderstorm accompanied with lightning and gusty winds may prevail over East Rajasthan, Odisha, Andhra Pradesh, Andaman and Nicobar Islands, Lakshadweep, and Karnataka today.

**SHIVANG/0717**

**SHUKLA DP-1 25.08.2026**

**PM- UPI**

Prime Minister Narendra Modi hailed the decade long success of service of Unified Payment Interface. In a social media post, Mr. Modi marked UPI, as a major turning point in India's digital payments journey. Calling the countrymen to share their UPI experience, he stated that the sheer scale and reach of UPI is something every Indian must be proud of.

**ABHINAV/AMAN/0954 HRS**

**SHUKLA MP-I 25.08.2026**
**REV PM-IFS**

Prime Minister Narendra Modi has called upon young diplomats to build strong grassroots-level engagement in their countries of posting and deepen India's connection with local communities. Interacting with the Officer Trainees of the 2025 Batch of Indian Foreign Service (IFS) at Seva Teerth, Mr Modi encouraged the Officer Trainees to expand their networks beyond traditional diplomatic circles and deepen engagement with people. More from our correspondent:

**VC- SHIVANG**

***Mr Modi encouraged the officer trainees to combine India's civilisational strengths with technology, innovation and effective communication to further strengthen India's global engagement. The Prime Minister also called upon the Officer Trainees to serve as catalytic agents for country's economic engagement with the world. He also emphasised the importance of strengthening the digital presence of Indian Missions. Mr Modi urged the Officer Trainees to work towards making India a more attractive global tourism destination by showcasing its civilisational, cultural and geographical strengths. He suggested leveraging the "Bharat ko Janiye" (Know India) Quiz to generate greater interest in India among young people across the world and encouraged the use of AI and gaming to make such initiatives more engaging. The Officer Trainees shared their experiences from training and Bharat Darshan . The group comprised 50 IFS Officer Trainees who come from different States and Union Territories across the country. WITH ANUPAM , SHIVANG MISRA, AKASHVANI NEWS, DELHI***

**SHIVANG/0643**

**BISHAL DP-II 25.08.26**

**DAY TEST IND VS SL**

In Men's Cricket, host Sri Lanka were ______ for _____ against India on the third day of the second Test in Colombo, when reports last came in. Sri Lanka is trailing by ______ runs.

Earlier, India scored 503 for nine wickets. Dhruv Jurel scored his

second century as India declared at 503 on Day two of the second Test against Sri Lanka. Prasidh Krishna and Manav Suthar took wickets for India, leaving Sri Lanka frustrated. They felt the light was too poor for play to continue at the end of the day.

India won the first Test by 165 runs and currently lead the two match series 1-nil. Team India will look to win the second Test and complete a series whitewash, while Sri Lanka will aim to level the series. India needs to win this match also to move into fourth place in the race for the 2025-27 World Test Championship final. Australia is at the top, followed by South Africa and New Zealand.

**NANDINI/NET/1053HRS**

**SHUKLA DP-1 25.08.2026**

**RIJIJU ARTICLE**

Union Parliamentary Affairs Minister Kiren Rijiju has criticized opposition parties for repeated disruptions in Parliament, stating that while the Constitution grants them the right to question, protest, and vote, it neither allows them to disrupt Parliament nor gives the Opposition parties a remote control with which they may switch Parliament off whenever their political demands are not accepted. Writing an article in an English daily today, Mr. Rijiju said that Parliament belongs to the people of India, not political parties. He highlighted instances of government engagement, including discussions on key legislation, while accusing Opposition leaders of rejecting genuine offers for structured debate.

**AMAN/SHIVANG/0945 HRS**

**GOVT- FLOUR**

The government has lifted export restrictions on wheat flour and related products, opening the way for overseas shipments of atta, maida, semolina and other wheat-based products. According to the notification issued by the Directorate General of Foreign Trade (DGFT), the government has amended the export policy for wheat flour and related products, with immediate effect. In a separate notification issued by DGFT, the government has also changed the export policy for specified wheat and durum wheat categories from prohibited to free.

**SITHARAMAN - US CANADA VISIT**

Union Finance Minister Nirmala Sitharaman will undertake an official visit to Canada and the United States beginning today. The Finance Ministry said the focus of the visit will be on strengthening bilateral economic and financial partnerships, deepening investment linkages and advancing cooperation on shared global economic priorities.

During her visit to Toronto, Ms Sitharaman will participate in the inaugural Economic and Financial Dialogue with her Canadian counterpart François-Philippe Champagne. The dialogue will provide an important platform for both sides to exchange views on macroeconomic developments, financial sector cooperation, bilateral investment opportunities and shared international priorities.

Ms Sitharaman will also participate in an Investment Roundtable with leading CEOs, Presidents and senior representatives. The interaction will seek to facilitate greater business-to-business linkages, identify investment opportunities and promote long-term commercial partnerships between India and Canada, including opportunities in GIFT City-IFSC.

**JOSHI UGC AICTE**

Union Education Minister Pralhad Joshi discussed evolving priorities and strategies for strengthening higher education institutions with officials of the University Grants Commission (UGC) and the All India Council for Technical Education (AICTE) during a virtual meeting yesterday. In a social media post, Mr. Joshi stated that the discussion also covered Khelo Bharat, with a focus on promoting sports in educational institutions, encouraging wider student participation, and nurturing sporting talent among the youth.

**AMIT SHAH - NSSC**

Union Home Minister Amit Shah has directed all agencies to take strict measures against infiltration. Inaugurating the 9th National Security Strategies Conference-2026 in New Delhi, Mr. Shah directed that an AI-based analysis of information available on Multi-Agency Centre (MAC) platforms should be done to create SOPs to counter various national security challenges. To effectively tackle terrorism and radicalisation, Mr. Shah emphasised training for implementation of the Home Ministry's

PRAHAAR scheme, expediting trials by bringing back fugitives and utilising trial in absentia provisions, and undertaking a comprehensive and integrated approach while investigating UAPA cases.

On the first day of the Conference, discussions focused on critical aspects of national security,including response to counter-terrorism challenges, fusion, analysis, and operationalisation of intelligence through the Multi-Agency Centre (MAC), a vision document on narcotics control, detection and deportation of illegal migrants, a policy framework to combat cybercrime, and proxy warfare by Pakistan.

Prior to the inauguration, Mr Shah paid homage at the Martyrs' Column by laying a wreath in remembrance of the brave personnel of the Intelligence Bureau who made the ultimate sacrifice in the line of duty to safeguard national security and integrity.